


HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 29-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# మర్రిగూడలో యూరియ సెగ


- ఫ్లాష్ మ్యాన్ లా నిమిషాల్లోనే మాయం
- రైతన్నకు కన్నీరునే మిగిల్చిన ఆన్లైన్ బుకింగ్..!?

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**

నాగలి పట్టి లోకానికి అన్నం పెట్టే అన్నదాతకు ఇప్పుడు స్మార్ట్ ఫోన్ ఒక భూతంలా తయారైంది. చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా అప్పులు చేసి పంట పండించే రైతుకు, చివరకు యూరియా కూడా అందని ద్రాక్షలా మారింది. మర్రిగూడ మండలంలో బుధవారం ఉదయం చోటుచేసుకున్న యూరియా బుకింగ్ రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.

**ఫ్లాష్ సేల్‌ను తలపిస్తున్న బుకింగ్స్**

సాధారణంగా ఆన్‌లైన్ షాపింగ్‌లో మొబైల్ ఫోన్లు సెకన్లలో అమ్ముడైనట్లుగా, మర్రిగూడలో యూరియా బుకింగ్స్ కేవలం 4 నిమిషాల్లోనే ముగిసిపోయాయి. ఉదయం 9 గంటలకు పోర్టల్ ఓపెన్ కాగానే, వందల సంఖ్యలో రైతులు బుకింగ్ కోసం ప్రయత్నించారు. కానీ, అప్పటికే స్టాక్ మొత్తం సున్నా అని చూపించడంతో రైతులు విస్మయానికి గురయ్యారు. యాప్ ల ద్వారా బుకింగ్ చేసుకోవడంపై, అవగాహన ఉన్న కొందరు యువ రైతులు ఎలాగోలా నెట్టుకొస్తున్నప్పటికీ, వయసు మళ్లిన, సాంకేతిక పరిజ్ఞానం లేని సామాన్య రైతులు నెత్తీ నోరు కొట్టుకుంటున్నారు. ఒకప్పుడు మంచినీటి నల్లా కోసం బిందెలతో ఎదురు చూసిన పరిస్థితి పోయి, ఇప్పుడు యూరియా బస్తా కోసం స్మార్ట్ ఫోన్ పట్టుకుని గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది అధికారుల ప్రణాళికా లోపమా లేక రైతులకు రాసిపెట్టిన శాపమా అంటూ, స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎద్దేడ్చిన వ్యవసాయం..రైతేడ్చిన రాజ్యం బాగుపడదు.. అన్న నానుడిని గుర్తుచేస్తూ, రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆన్లైన్ బుకింగ్ విధానంలోని లోపాలను సరిదిద్ది, క్షేత్రస్థాయిలో రైతులకు నేరుగా యూరియా అందేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం పునరాలోచించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు..




# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు

- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం
- భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



5లో



# తల్లిదండ్రులనే కడతేర్చిన యువతి

- వికారాబాద్ జిల్లా, బంట్వారం మండలం,యాచారంలో జరిగిన దారుణం..
- సంగారెడ్డిలో నర్సుగా పని చేస్తున్న సురేఖకి ఒక యువకుడితో పరిచయం.
- ఆ పరిచయం ప్రేమగా మారగా.. పెళ్లి చేసుకోవాలని ప్రేమజంట నిర్ణయం.
- మరో యువకుడికి ఇచ్చి పెళ్లి చేయాలని నిర్ణయించిన సురేఖ తల్లిదండ్రులు.
- ఈ పెళ్లిచూపులు తప్పించుకోవాలని..తల్లిదండ్రులకు 'కేటమైన్' ఇంజక్షన్
- తన పేరెంట్స్ దశరథ్, లక్ష్మి చనిపోయాక..స్పృహ తప్పారని నమ్మించే యత్నం.
- విచారణలో కూతురు సురేఖ అసలు నాటకం బయట పెట్టిన పోలీసులు..
- వివరాలు వెల్లడించిన వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.

4లో

# డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాల రహిత జిల్లా మార్చాలి

**వాంకిడి,జనవరి (క్రైమ్ మిర్రర్):** యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి కూసన్న రాజన్న అన్నారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ ను ఆసిఫాబాద్ ప్రజా సంఘాల కార్యాలయంలోఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువతదే కీలక పాత్ర అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని విలువైన భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని అన్నారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లాలో యువజన సమస్యలతోపాటు ఉద్యోగం ఉపాధి రోడ్లు రహదారులు త్రాగునీటి సమస్యలు విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తూ సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్తూ కీలక పాత్ర పోషిస్తూ ప్రతి సమస్య పరిష్కారమయ్యేటట్టు చూస్తుందని అన్నారు జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశలు కల్పించాలని అన్నారు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని



చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం యువత డిక్లరేషన్ హామీలు పూర్తిగా మర్చిపోయిందని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు కొమరం భీం జిల్లా వ్యాప్తంగా అనేకమంది నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు పెద్ద పెద్ద నగరాలకు ఉపాధి నిమిత్తం వెళుతున్నారు అన్నారు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీ చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ పాల్గొన్నారు.

# బొగ్గు పెన్షన్ దారుల పెన్షన్ ఫండ్ లో ప్రభుత్వాల జోక్యం అవసరం

**ఆళవందార్ వేణు మాధవ్ ,ప్రధాన కార్యదర్శి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్**



**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** బొగ్గు పెన్షన్ దారుల పెన్షన్ ఫండ్ లో ప్రభుత్వాల జోక్యం అవసరం అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు .పెన్షన్ అనేది ఒక కార్మికుడు పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతి నెల కుటుంబ పోషణ,వృధ్యాప్యంలో ఒకరిపై ఆధార పడకుండా జీవించడానికి పొందే సొమ్మన్నారు . ఉద్యోగ జీవితంలో సమాజానికి,సంస్థకు తోడ్పడిన తర్వాత పదవీ విరమణ చేసిన వ్యక్తులు వృద్ధాప్యంలో గౌరవంగా జీవించడానికి వీలు కల్పించడం దీని ఉద్దేశ్యమని, 1952లో సృష్టించబడిన ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ స్వతంత్ర భారతదేశంలోని మొదటి పెన్షన్ పథకం, పదవీ విరమణ చేసిన కార్మికులకు జీవనోపాధి భద్రత కల్పించడం దీని లక్ష్యం అని అన్నారు . ఇది ఫ్యాక్టరీ కార్మికులు మరియు రిజిస్టర్డ్ కంపెనీల ద్వారా ఉద్యోగం చేస్తున్న ఇతరులను కవర్ చేసిందని, 1972లో స్థాపించబడిన సివిల్ సర్వీస్ పెన్షన్ పథకం, దీనిని ఓల్డ్ పెన్షన్ పథకం పిలుస్తారని, ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులను కవర్ చేస్తుంది.ప్రైవేట్ కంపెనీల ఉద్యోగులు తమ జీతంలో 10 నుంచి 12 శాతం వరకు తమ ప్రావిడెంట్ ఫండ్కు నిర్ణీత వాటాను విరాళంగా ఇచ్చేవారన్నారు. వారిని నియమించిన కంపెనీ కూడా అంతే మొత్తాన్ని తమ వాటాగా చెల్లించిందని, బొగ్గు ఉద్యోగులైన కోల్ ఇండియా,సింగరేణి ఉద్యోగులకు కూడ పెన్షన్ పథకం అమలు పరుస్తున్నారని, బొగ్గు ఉద్యోగులకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ ద్వారా పెన్షన్ చెల్లిస్తున్నారన్నారు .ఈ పెన్షన్ ఫండ్ నిర్వహణ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తూన్నారని, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 అనే చట్టం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని, .ప్రతి నెల ఉద్యోగి వేతనం నుంచి 7 శాతం అంతే మొత్తం కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ కు జమ చేస్తున్నారన్నారు . కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ స్థిరత్వం కొరకు బొగ్గు యాజమాన్యాలు ప్రతి టన్ను బొగ్గు అమ్మకం పై 20 రూపాయలు పెన్షన్ ఫండ్ కు జమ చేసినను బొగ్గు విశ్రాంత ఉద్యోగులకు నేటి ధరలకు అనుగుణంగా పెన్షన్ పెరగక తల్లడిల్లుతున్నారని, ప్రైవేట్ కంపెనీ ఉద్యోగుల నుంచి సేకరించిన నిధి లో ఒక నిర్దిష్ట శాతాన్ని ఉద్యోగుల పెన్షన్ పథకంలో జమ చేశారని, దీని ద్వారా స్థిర వడ్డీ రేటు లభిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగుల ఓల్డ్ పెన్షన్ స్కీం విషయంలో ఎటువంటి నిధి సృష్టించబడలేదని, పెన్షన్లు ప్రభుత్వ బడ్జెట్ నుంచి చెల్లించబడ్డాయన్నారు. 2004లో జాతీయ పెన్షన్ స్కీం ఏర్పాటుతో ప్రైవేట్ కంపెనీలు పెన్షన్ నిధుల నిర్వహణను ప్రారంభించడానికి మార్గం సుగమం అయిందని, ప్రస్తుతం పెన్షన్ నిధుల నిర్వహణ ద్వారా లాభం పొందుతున్న కంపెనీలలో ఆదిత్య బిర్లా సన్ లైఫ్ పెన్షన్ మేనేజ్మెంట్, టాటా పెన్షన్ మేనేజ్మెంట్, కోటక్ మహీంద్రా పెన్షన్ ఫండ్, ఎచ్ డి ఎఫ్ సి పెన్షన్ మేనేజ్మెంట్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ పెన్షన్ ఫండ్ మేనేజ్మెంట్ మరియు యాక్సిస్ పెన్షన్ ఫండ్ మేనేజ్మెంట్ ఉన్నాయన్నారు. పదవీ విరమణ తర్వాత జీవనోపాధికి భద్రత కల్పించడానికి బదులుగా కార్మికులపై మార్కెట్ నష్టాల భారాన్ని మోపే విధంగా ప్రైవేట్ ఆర్థిక సంస్థలకు ప్రయోజనాల కోసంపెన్షన్ వ్యవస్థను నిర్వహిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ,ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేసిన వారు ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం(ఇ పి ఎస్)-95 ద్వారా బొగ్గు ఉద్యోగులు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం(సిఎంపిఎస్)-98 ద్వారా నేటి ధరలకు అనుగుణంగా కరువు భత్యం(డి.ఎ) లేకుండా కనీస పెన్షన్ 1,000 తో జీవించడం అత్యంత బాధాకరం అన్నారు. రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు గత కొన్ని సంవత్సరాల నుంచి కనీస పెన్షన్ పెంచుతూ కరువు భత్యం తో కూడిన పెన్షన్ కావాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారుని, పెన్షన్ ఫండ్ లలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందని తెలిపారు .



# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కులు అలాగే పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలను మినిమమ్ వెజ్ బోర్డ్ చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఇటీవల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న క్రింది నాలుగు ప్రధాన సమస్యలను మంత్రివర్గానికి విజ్ఞప్తి చేశారు. పెర్క్‌పై విధిస్తున్న ఆదాయపు పన్ను (ఐ టి ) మాఫీ లేదా కార్మికులకు రీయింబర్స్‌మెంట్ కల్పించాలని, మెడికల్ బోర్డును పునరుద్ధరించి, 95 శాతం వరకు మెడికల్ ఇన్వాలిడేషన్ సదుపాయం కల్పించాలని , ఉద్యోగుల మారు పేర్ల మార్పులు (నేమ్ కరెక్షన్ / నేమ్ చేంజ్)కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్నారు . సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలన్నారు .ఈ అంశాల అమలుపై త్వరలోనే ప్రత్యేక కమిటీని నియమించి, సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నాన్ని త్వరలోనే సాకారం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు బుధవారం తెలిపారు. సింగరేణి ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న జనక్ ప్రసాద్ ను వారి నివాసంలో కలిసి సన్మానించారు . సింగరేణి కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు పెర్క శ్యామ్ , ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు లు పాల్గొన్నారు .

## చెన్నూర్ మున్సిపల్ ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలు చేయకుండా టికెట్ వచ్చిన అభ్యర్థులను గెలిపించుకుందాం

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** త్వరలో జరగా బోయే మున్సిపల్ చెన్నూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపు రాజకీయాలు చేయకుండా టికెట్ వచ్చిన అభ్యర్థులను గెలిపించుకుందా మని చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పులుపు నిచ్చారు .గ్రూపు రాజకీయాలు చేయకుండా ఎవరికి టికెట్ వచ్చిన కష్టపడి టికెట్ వచ్చిన అభ్యర్థులను గెలిపించుకుందామని, మన కాంగ్రెస్ నాయకులకు. కార్యకర్తలకు. అభిమానులకు నాదొక చిన్న విన్నపం అని, అందరం కలిసికట్టుగా పనిచేసే మన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందా మన్నారు . కష్టపడ్డ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు తప్పకుండా లభిస్తుందని, ఈ నా చిన్న విన్నపాన్ని పరిగణంలోకి తీసుకొని మన చెన్నూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ తరపున మన జండా ఎగరాలని విజ్ఞప్తి చేశారు .మన కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడతారని ఆశిస్తున్నట్లు తెలిపారు .



# కోదాడను కాపాడేది బీఆర్ఎస్

- కాంగ్రెస్ అరాచక పాలనకు మున్సిపల్ ఎన్నికలే తీర్పు
- బీఆర్ఎస్ అభ్యర్థులకు పట్టం కట్టాలి
- కోదాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

**కోదాడ జనవరి 28 క్రైమ్ మిర్రర్:** కోదాడ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వానికి రిఫరెండంలాంటివని, ప్రజలపై జరుగుతున్న అన్యాయాలకు సమాధానం చెప్పే సమయం వచ్చిందని లిబీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. కోదాడలోని తన నివాసంలో ఆయన ఎన్నికల ప్రచార శైలిలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. లిరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుంచి పోలీస్ లాకప్?లు ఖూనీల కేంద్రాలుగా మారాయని, దళితులు, బలహీన వర్గాలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు.ఒక్క రాజేష్ ఘటన కాదు... ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. నేరం రుజువుకాకముందే, కోర్టు తీర్పు లేకుండానే ప్రాణాలు తీసే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారు?" అని ప్రశ్నించారు. ఇది చట్ట పాలన కాదని, కాంగ్రెస్ రాజకీయ అరాచక పాలనకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సీఎంఆర్ఎఫ్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, అక్రమ రికవరీలు చేయడం, వాటిని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం కోదాడలో నిత్యకృత్యంగా మారిందని ఆరోపించారు. లిఅవినీతిపై నిలదీస్తే, రాజకీయ కుట్రలు పన్ని తన పేరును లాగేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు.ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల పక్షాన నిలబడతా" అని స్పష్టం చేశారు. లికోదాడకు సంబంధం లేని టూరిస్ట్ నేతలు వచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారికి మున్సిపల్ ఎన్నికలే బుద్ధి చెబుతాయని హెచ్చరించారు.కోదాడ ప్రజల కష్టాలు తెలిసిన బీఆర్ఎస్ నాయకులకే పాలన అప్పగించాలని



పిలుపునిచ్చారు. లికాంగ్రెస్ నేతలు పోలీసులను ముందు పెట్టి రాజకీయాలు చేస్తే, బీఆర్ఎస్ ప్రజలను ముందుపెట్టి పోరాటం చేస్తుందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్?కు ఓటు వేయడం అంటే అవినీతి పాలనకు చెంపదెబ్బ కొట్టినట్లేనని అన్నారు. బీఆర్ఎస్ గెలిచి మున్సిపల్ ఛైర్మన్ పదవి కైవసం చేసుకుంటేనే కోదాడలో అభివృద్ధి, భద్రత, న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ ఎన్నికలు పదవుల కోసం కాదని, ప్రజల ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటమని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ అంగన్వాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దేశాబోయిన బాలస్వామి గ్రామ కార్యదర్శితో కలిసి రెడ్లరేపాక గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా హైస్కూల్? లో నిర్మాణంలో ఉన్న కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుఅమృతం తెలియజేసిన సమస్యలను తెలుసుకుని తగిన చర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, సిబ్బంది హాజరు రిజిస్టర్లు,ఆహార నిల్వలు,భోజన నాణ్యతను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలు తెలుసుకొని,వంద శాతం హాజరు ఉండేలా సూచించారు.ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి,సిబ్బంది హాజరు,అవుట్ పేషెంట్ రిజిస్టర్ను పరిశీలించారు.రోజువారీ రోగుల సంఖ్య,అందుబాటులో ఉన్న మందుల నిల్వలపై వివరాలు అడిగితెలుసుకున్నారు.రోగులకు సిబ్బంది నిబద్ధతతో,శ్రద్ధతో చికిత్స అందించాలని సూచించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి,లబ్ధిదారులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కాంట్రాక్టర్?ను



త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రగతి నివేదికను అందించాలని ఆదేశించారు.గ్రామ నర్సరీని సందర్శించి, అందుబాటులో ఉన్న మొక్కల పెంపకాన్ని పరిశీలించారు.గ్రామంలో నాణ్యమైన మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్తులో పర్యావరణంలో ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన బాలస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,గ్రామ ప్రజలు,సంబంధిత అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీ నామినేషన్ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్...

- పర్యవేక్షణలో పాల్గొన్న, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి...

**దేవరకొండ టౌన్ జనవరి 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** బుధవారం రోజు (పురపాలక సంఘం ఎన్నికలలో భాగముగా శ్రీయుత జాయింట్ కలెక్టర్,నల్లగొండ రిటర్నింగ్ అధికారి కార్యాలయము దేవరకొండ (పురపాలక సంఘం కార్యాలయములో) ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగముగా నామినేషన్ ప్రక్రియ విధానముము రిటర్నింగ్ అధికారులతో చర్చించినారు మరియు డి ఆర్ సి సెంటర్, హెల్ప్ డెస్క్, కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించినారు ఇట్టి తనిఖీలో శ్రీయుత రాజస్వ మండలాధికారి దేవరకొండ,తహశీల్దార్ దేవరకొండ, మున్సిపల్ కమిషనర్ దేవరకొండ తదితరులు ఉన్నారు..



## నేడు మునుగోడులో సీఎం కప్ క్రీడలు

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.. చల్మెడ, కొరటికల్,కొంపల్లి,పులిపలుపుల,పలివెల, క్లస్టర్లు పాల్గొనడం జరుగుతుందని, కబడ్డీ,కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఎంపికయిన క్రీడాకారులు నల్లగొండలో నియోజకవర్గస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు..క్రీడాకారులు ఉదయం 9 గంటల వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకోవాలని,వివరాలకు పిజికల్ డైరెక్టర్ ఎన్ విద్యాసాగర్ 9966989210 సంప్రదించాలని తెలిపారు..

## సర్వేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విస్తృత పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా సర్వేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ప్రారంభించి గ్రామాన్ని వెలుగుల్లో ముంచారు. అలాగే గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్?ను ప్రారంభించారు. అనంతరం మహిళల సాధికారతకు తోడ్పడేలా మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహిళలు స్వయం ఆధారంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.తదుపరి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని బీర్ల అయిలయ్య తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనిపెంచిన తల్లిదండ్రులనే కడతేర్చిన యువతి





**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన ప్రియుడి కోసం కన్న తల్లిదండ్రులని హత్య చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా, బంట్వారం మండల పరిధిలో చోటుచేసుకుంది. గత శనివారం 24వ తారీఖు రాత్రి జరిగిన ఈ ఘటన పట్ల ఆదివారం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న బంట్వారం పోలీసులు, మూడు రోజుల్లోనే కేసును ఛేదించారు. ఈ కేసు పట్ల బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బంట్వారం మండలం, యాచారం గ్రామానికి చెందిన నక్కలి దశరథ (59) నక్కలి లక్ష్మి (52) భార్యాభర్తలు ఇద్దరూ ఒకేసారి అనుమానాస్పదంగా మృతి చెందడంతో ఆదివారం వారి కొడుకు నక్కల అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధారూర్ సీఐ రఘు రాములు, బంట్వారం ఎస్సై విమల సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో రక్తంతో కూడిన రెండు ఇంజక్షన్లు కనిపించడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుని ఉంటారని ముందు అనుమానం వచ్చినా, మృతుల చిన్న కూతురు సురేఖ ప్రవర్తన పట్ల పోలీసులకు అనుమానం కలిగింది. దాంతో వారి స్టైల్ లో విచారణ చేపట్టగా అసలు విషయం బయటపడింది. నిజానికి మృతులకు నలుగురు సంతానం కాగా, అందులో ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడు అశోక్ ఉన్నారు. అశోక్ తో పాటు ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు అయిపోగా సురేఖకు ఇంకా పెళ్లి కాలేదు.

**మత్తు ఇంజక్షన్ ఓవర్ డోస్ ఇచ్చి హత్య..**

అశోక్ వ్యాపారం నిమిత్తం బంట్వారంలో నివాసం ఉంటుండగా, మృతులు చిన్న కూతురు సురేఖతో కలిసి పొలం పనులు చేసుకుంటూ గ్రామంలో నివాసం ఉంటున్నారు. సురేఖ సంగారెడ్డి లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తుంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో పరిచయమైన ఓ వ్యక్తిని పెళ్లి చేసుకోవాలని తల్లిదండ్రులకు చాలాసార్లు చెప్పగా వారు అందుకు నిరాకరించారు. దాంతో ఎలాగైనా తల్లిదండ్రులను హత్య చేయాలని భావించిన సురేఖ శనివారం రాత్రి భోజనం చేసిన తర్వాత "అమ్మ నీకు ఒళ్ళు నొప్పులు అంటున్నావు కదా మా డాక్టర్ ను అడిగి నీకు ఒక ఇంజక్షన్ తీసుకొచ్చాను అని చెప్పి తల్లి లక్ష్మికి మత్తు ఇంజక్షన్ ఎక్కువ డోసు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత బయట నుంచి వచ్చిన తండ్రి అమ్మ గురించి ఆరా తీయగా, అమ్మకు ఒళ్ళు నొప్పులు అన్నది కదా అని మా డాక్టర్ ను అడిగి మత్తు ఇంజక్షన్ ఇచ్చాను అందుకే నిద్ర పోయింది అని చెప్పింది. తర్వాత నీకు కూడా ఒక ఇంజక్షన్ ఇస్తాను అని చెప్పి తండ్రి దశరథకు కూడా మరో ఇంజక్షన్ ఇవ్వడం" జరిగింది. వారు మృతి చెందారని నిర్ధారించుకున్న తర్వాత ఏడవడంతో గ్రామంలోని చుట్టుపక్కల వారు వచ్చారు. ఈ క్రమంలో మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని డాక్టర్లు నిర్ధారించారు. ఈ సంఘటన పట్ల ఆదివారం పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా కన్న కూతురే కసాయిగా మారి తల్లిదండ్రులను చంపేసినట్లు పోలీసులు నిర్ధారించారు. మూడు రోజుల్లోనే కేసును ఛేదించిన ధారూర్ సీఐ రఘురాములు, ఎస్సై విమల ను డీఎస్పీ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## జిల్లా అదనపు కలెక్టర్ చెరువు మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సందర్శన..



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి 28:** నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెరువు మాదారం ను ఈరోజు జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి శ్రీజ సందర్శించి అక్కడ రోగులకు అందుతున్నటువంటి సేవలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేస్తు మరింతగా సేవలను అందించాలని తద్వారా ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా మంజూరు కాబడిన షెడ్ నిర్మాణమును మరియు ఇతర తాత్కాలిక రిపేర్లను పరిశీలించి పనులను త్వరగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర వైద్యాధికారులు డాక్టర్ నాగమణి డాక్టర్ సన గ్రామ సర్పంచ్ ఎల్లయ్య సిహెచ్ఓ శాంత కుమారి హెచ్ ఈ ఓ లు చంద్రశేఖర్ వీరన్న,సీనియర్ నర్సింగ్ అధికారి మార్తమ్మ, నర్సింగ్ అధికారులు, ఫార్మసిస్టు జోష్ణ,ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి..!

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి 28:** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఆర్థిక వెసులుబాటు నేలకొండపల్లి మండలం లో వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న హాస్పిటల్ ఖర్చులను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు బుధవారం నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్?ఎఫ్?) చెక్కల పంపిణీ భరోసానిచ్చింది. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన వారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు ఈ విషయాన్ని స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల? సీతారాములు,కొడాలి గోవిందా రావు,రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు అందించారు. మంత్రి సిఫార్సులు తో ఈరోజు చెక్కులు అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న భాదితులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సహకరించిన నాయకులకు నేలకొండపల్లి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కల పంపిణీ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల? సీతారాములు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొడాలి గోవిందా రావు,నెల్లూరి భద్రయ్య,మామిడి వెంకన్న బచ్చలికూర నాగరాజు,నాల్లని మల్లిఖార్జున,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీలత పసుపులేటి,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జెర్రిపోతుల అంజానీ,కుక్కల హన్మంతరావు,సర్పంచ్ దేవిక రాణి,కొలికపొంగు ఉప్పలమ్మ ,సితారాములు,వెగినాటి లక్ష్మీనర్సయ్య, కట్టెకోల నాగార్జున సూరెపల్లి రామకృష్ణ,రామారావు, రాయపూడి నవీన్, బోయిన వేణు, బాలాజీ,వినోద్,నరేష్, వివిధ గ్రామాల్లో నాయకులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన బత్తిని యాదగిరి ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇటీవల హనుమాపురంలో జరిగిన రోడ్డు యాక్సిడెంట్ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో పాటు వెన్నపూసకు దెబ్బ తగిలి, పక్కటెముకలు విరగడం జరిగింది. ఈ ప్రమాదంతో ఆయన పని చేయలేని పరిస్థితి ఏర్పడటంతో కుటుంబ జీవనం కష్టాల్లో పడింది చికిత్స కోసం భువనగిరిలో ఉంటున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత స్పందించి,యాదగిరి ఇంటికి పంపించి రూ 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## రోడ్డుకు మరమ్మత్తు పనులు చేయించిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అర్రూరు గ్రామ పంచాయతీ అర్రూరు నుండి జంగారెడ్డిపల్లి దుర్గమ్మ గుడి వరకు ఉన్న మట్టి రోడ్డులో ఉన్న కంప చెట్లను బుధవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి తన సొంత నిధులతో జెసిపి మరియు డోజర్ తో మరమ్మత్తు పనులు చేయించారు. రోడ్డు ప్రక్కన గుంపుగా ఉన్న చెట్లపొదలను తొలగించినందుకు రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గంజాయి నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు

కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఊరుకొండ):** నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం జద్పర్ల- కోదాడ ప్రధాన రహదారిపై గల సూర్యలత స్పిన్నింగ్ మిల్ వద్ద గంజాయి నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు కల్వకుర్తి సిఐ నాగార్జున, ఊరుకొండ ఎస్సై కృష్ణ దేవా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న ఊరుకొండ మండలం జద్పర్ల- కోదాడ ప్రధాన రహదారిపై గల స్పిన్నింగ్ మిల్లులో స్పిన్నింగ్ మిషన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన లిట్టు మాలిక్, అభిమన్యు మాలిక్ అనే ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని స్థానికుల సమాచారంతో సిఐ నాగార్జున ఆదేశానుసారం ఎస్సై కృష్ణదేవ తన సిబ్బందితో కలిసి సూర్యలత స్పిన్నింగ్ మిల్లు వద్ద గల చెట్ల పొదల్లో బ్యాగుతో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు నిందితులను పట్టుకోవడానికి వెళ్లగా పోలీసులను చూసి వారు పారిపోవడానికి ప్రయత్నించగా ఎస్సై కృష్ణదేవ తన సిబ్బందితో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ దేవతో కలిసి ఊరుకొండ పోలీస్ స్టేషన్లో సిఐ నాగార్జున వివరాలు వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రంలో గంజాయి తక్కువ రేటుకు దొరుకుతుందని, ఇక్కడ గంజాయి కి ఎక్కువ డిమాండ్ ఉందని, ఎలాగైనా గంజాయి తీసుకొచ్చి ఇక్కడ అమ్ముకొని లాభాలు సంపాదించుకోవాలన్న ఉద్దేశంతోనే వాళ్లిద్దరూ కలిసి మాట్లాడుకున్నారు. ఈనెల 15వ తేదీన అభిమాను మాలిక్ తన సొంత గ్రామానికి పోతుండగా లిట్టు మాలిక్ అతనికి రూ.20 వేలు ఇచ్చి గంజాయి కొనుక్కొని రమ్మన్నాడు. జనవరి 23 న అభిమాను మాలిక్ తెడీ బజార్, కంపాదా గ్రామం నందు చాచా అనే వ్యక్తి దగ్గర గంజాయిని కొనుక్కొని ఎవరికీ అనుమానం రాకుండా బస్సులో హైదరాబాద్ కి వచ్చి అక్కడ నుండి స్పిన్నింగ్ మిల్ దగ్గరికి చేరుకున్నాక లిట్టుకు ఫోన్ చేయడంతో వారిద్దరూ కలిసి మిల్లు పరిసరాలలో ఉన్న చెట్ల పొదల్లో గంజాయి బ్యాగును దాచిపెట్టి సమయం దొరికినప్పుడల్లా గంజాయి అవసరమైన వారికి ఎక్కువ లాభాలకు అమ్ముకునేవారు. అదేవిదముగా తేదీ: 27.01.2026 రోజున కూడా సాయంత్రం టైంలో ఎవరైనా వస్తే గంజాయి అమ్ముకుందామని బయటికి వచ్చినారు. అదే సమయంలో పోలీసులకు చిక్కారు. ఆ తర్వాత విచారణలో వారి దగ్గర సుమారు రెండున్నర కిలోల మొగ్గలు పువ్వులతో కూడుకున్న గంజాయి లభించిందని దాని విలువ రూ.58,850 రూపాయలు ఉంటుందని సిఐ వెల్లడించారు. వారి నుండి రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సిఐ చెప్పారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ, కానిస్టేబుళ్లు హర్ష తిరుపతయ్య వెంకన్న లను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందించారు.

## మిత్రధర్మాన్ని విస్మరిస్తే ఒంటరి పోరుకు సిద్ధం: సీపీఐ హెచ్చరిక



**రామకృష్ణాపూర్ జనవరి 28 (క్రైమ్ మిర్రర్):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు పోటీలో ఉంటారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళావేని శంకర్ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ స్పష్టం చేశారు. బుధవారం రామకృష్ణాపూర్?లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో ఆ 'మిత్రధర్మాన్ని' గౌరవించాల్సిన బాధ్యత రెండు పార్టీలపై ఉందని వారు గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ మిత్రధర్మాన్ని విస్మరిస్తే, తమతో కలిసి వచ్చే ఇతర సెక్యులర్ (లౌకిక) పార్టీలతో జట్టుకట్టి అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసే సమయంలో పాటించవలసిన విధి విధానాలపై నేతలు దిశానిర్దేశం చేశారు. గతంలో ఈ ప్రాంత ప్రజలు కమ్యూనిస్టు పార్టీని ఆదరించి సర్పంచ్, ఎంపీటీసీలుగా గెలిపించిన చరిత్రను గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ సీపీఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.పార్టీ నాయకులు, ప్రజాసంఘాల కార్యకర్తలు ఏమాత్రం శ్రమ వంచన లేకుండా క్షేత్రస్థాయిలో పనిచేసి అభ్యర్థుల గెలుపుకు తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, వనం సత్యనారాయణ, ఎగూడ మొండి, అలాగే సీపీఐ నాయకులు మెరుగు రాజేశం, మద్దెల శంకర్, ముతుకుల రాజు, ఈరవేణి రవీందర్, కొడగాని సాంబయ్య, మాదాసు శంకర్, సంకె లక్ష్మణ్, దేవానంద్, గాజుల మణెమ్మ, బోయపోతుల కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవలకు రావాల్సిందిగా మంత్రి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవలకు రావలసినదిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.తుమ్మల నరసయ్య సేవా సమితి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఆవుల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడ్డి జనార్దన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారునరసింహారెడ్డి తుమ్మల శ్రీనివాస్, తుమ్మల కర్నాకర్ రెడ్డి, తుమ్మల నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి,మాజీ సర్పంచి పోలేపాక చెమ్మయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురిలో సుప్రియ పిళ్ళై స్ కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్

ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ 28,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:**సినీ నటి, మిస్ ఇండియా సౌత్ విన్నర్, సోషల్ వర్కర్ అండ్ ఫౌండర్ సుప్రియ పిళ్ళైస్ ఏర్పాటు చేసిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ ప్రారంభోత్సవం చైతన్యపురి లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై కిచెన్ గ్రాండ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశిష్ట అతిధులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త , చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త , సీనియర్ కాంగ్రెస్ లీడర్ మందుల సూర్య కిరణ్ ,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పగిండ్ల శ్రీనివాస్ రెడ్డి , భవాని ప్రవీణ్ కుమార్ ,యాద శంకర్, తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, ఒగ్గు బీరప్ప, రవి ముదిరాజ్, బొగ్గారపు శరత్ చంద్ర , బొగ్గారపు వరుణ్ , కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా భోజన సదుపాయాల ఏర్పాటు ప్రజలకు మరింత చేరువుగా అయ్యిందని , అలాగే ఎల్బీనగర్ , దిల్సుఖ్ నగర్ , కొత్తపేట దగ్గరలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సుప్రియ పిళ్ళైస్ కిచెన్ ద్వారా మంచి నాణ్యతతో కూడిన భోజనం , 4ఏఎం బిర్యానీ సదుపాయాలు కల్పించి తక్కువ ధరలతో అందించడం చాల సంతోషకరమని అన్నారు. అలాగే ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త మాట్లాడుతూ నిత్యం రద్దీ గల ప్రాంతం , వ్యాపారులకు , చిరువ్యాపారస్తులకు, కార్మికులకు, వివిధ రకాల అయిన ప్రజలకు మంచి నాణ్యతతో కూడిన భోజనం అందించడం అది కూడా తక్కువ రేట్లకే అందించడం చాల గొప్ప విషయం అని అన్నారు. నూతనంగా ప్రారంభించిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ మరింతగా అభివృద్ధి చెందాలని వారికి పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. 4ఏఎం బిర్యానీ, వెజ్ మీల్స్, నాన్ వెజ్ మీల్స్ అలాగే విభిన్న రకాల రుచులతో ప్రత్యేకమైన ఆఫర్స్ తో మీ ముందుకు వస్తుందని సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ నిర్వాహకురాలు సుప్రియ పిళ్ళైస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు కంటెంట్ క్రియేటర్, కో ఫౌండర్ రాజా పిళ్ళై, ఫిలిం యాక్టర్, కో ఫౌండర్ కానుకుంట్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పుచప్పుళ్లతో, అంగరంగ వైభంగా గద్దెకు చేరిన సారలమ్మ



**పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ క్రైమ్ మిర్రర్ జనవరి 28 న్యూస్:** గుండారం రిజర్వాయర్ సమీపం నుండి కోయ పూజారులు పూజలు నిర్వహించిన అనంతరం డప్పుచప్పుళ్లతో, ఆటపాటలతో, అంగరంగ వైభవంగా శ్రీ సారలమ్మ గద్దెకు తీసుకు వచ్చి ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో సారలమ్మ గద్దె వద్దకు చేరుకొని కొబ్బరికాయలు కొట్టి అమ్మవార్ల దర్శనం చేసుకొన్నారు. సుఖ శాంతులతో ఉండాలని, పాడి పంటలు మంచిగా ఉండాలని, భక్తులు కోరుకున్న పనులు జరగాలని, సారలమ్మ తల్లి ఆశీస్సులు తమపై ఉండాలని భక్తులు కోరుకున్నారు. కార్యక్రమంలో కోయ పూజారులు, జాతర కమిటీ నిర్వాహకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్లలో వృత్తి నైపుణ్యతను పెంచడమే యాక్షన్ టెస్సా లక్ష్యం

500 ల మంది కార్పెంటర్లకు ఘనంగా సన్మానం

యాక్షన్ టెస్సా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి: ఎన్నో ఏళ్ల నుంచి కార్పెంటర్లు తమ వృత్తి పరంగా చేతి వృత్తులపైనే ఆధారపడి జీవనాధారం సాగిస్తున్నారు.అలాంటి కార్పెంటర్లలో అధునాతన పరికరాలు పరిజ్ఞానంతో ముందుకు సాగుతూ వారిలో వృత్తి నైపుణ్యతను పెంచే లక్ష్యంతో యాక్షన్ టెస్సా పని చేస్తోందని యాక్షన్ టెస్సా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పెంటర్లకు వృత్తి నైపుణ్యత సదస్సుపై అవగాహన కార్యక్రమంను యాక్షన్ టెస్సా సౌజన్యంతో బుధవారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంకు కార్పెంటర్లు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్ రెడ్డి, టెస్సా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ అగర్వాల్,యాక్షన్ టెస్సా ఉత్పత్తుల అథారైజ్ డిస్ట్రిబ్యూటర్,శ్రీ శ్రీనివాస ప్లైవుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వచ్చారు.సదస్సును ఉద్దేశించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ చెక్క పరిశ్రమకు వడ్రంగులు వెన్నెముక లాంటివారని అన్నారు. కార్పెంటర్లలో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచన చేశారు. సదస్సు అనంతరం టెస్సా యాక్షన్ ఆధ్వర్యంలో 500 లమంది కార్పెంటర్లను శాలువతో సత్కరించి మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీవీ కాలనీకి చెందిన సుష్మ అనే విద్యార్థిని అదృశ్యం

తండ్రి సైదులు ఇచ్చిన ఫిర్యాదు తో మిస్సింగ్ కేసు నమోదు



ఎల్బీనగర్ 28, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :వనస్థలిపురం పరిధిలోని టీవీ కాలనీ కి చెందిన గార్లపాటి సుష్మ అనే విద్యార్థిని మంగళవారం రాత్రి 8:30 కు ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు అని, సుష్మ తండ్రి సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని వనస్థలిపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే చెంచుల అభివృద్ధి

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కాంగ్రెస్ పార్టీతోనే చెంచుల కుటుంబాలు అభివృద్ధి చెందాయని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని సాల్విడ్ గ్రామంలో బుధవారం చెంచులకు 12 బోర్లకు అధికారులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో గరీబ్ ఆటో నినాదంతో చెంచులకు దున్నుకునేందుకు భూములు, నివసించేందుకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే చెంచు కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మనోహర్ చక్రవర్తి, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, సాల్వేడు సర్పంచి అంజిలమ్మ, ఘనపూర్ సర్పంచ్ రవి నాయక్, దీప్లా నాయక్ తండా సర్పంచ్ అంజలి, చెంచు కుటుంబాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు..

మోమిన్ పేట్ సీఐ వెంకట్..

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవల పై వాహనదారులకు అవగాహన..



క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మోమిన్ పేట్ సర్కిల్ సీఐ వెంకట్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఆర్కతల గ్రామ సమీపంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం నవాబ్ పేట్ ఎస్సై పుండ్లిక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఐ వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మద్యం సేవించి వాహనాలు నడప రాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని అన్నారు. కార్లు నడిపే వాహనాదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ఉపయోగించుకోవాలని తెలిపారు . హెల్మెట్ ధరించని కారణంగా వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, అంతేకాకుండా చాలా మంది ప్రాణాలు కూడా పోవడం జరిగిందని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు అతివేగంగా వాహనాలను నడపరాదని నిర్దేశించిన వేగంతోనే గమ్యాన్ని చేరుకోవాలని వాహన చోదకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుండ్లిక్, సిబ్బంది, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేయాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్?ఎస్? పార్టీ ఇన్?చార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

గండిపేట(క్రైం మిర్రర్): ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉంటూ బీఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇన్ చార్జీ పట్లోళ్ల కార్తీక్?రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీరు 123 డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ పద్మావతిపాండు, రవీందర్ రెడ్డి(బాబు)ల ఆధ్వర్యంలో బుధవారం కార్తీక్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ ఎస్ పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని, హైదర్షాకోట్, గంధంగూడ, బైరాగిగూడ, పీరంచెరువు, హిమాయత్ సాగర్, కాలనీల సమస్యలపై బీఆర్ ఎస్ ఇన్ చార్జ్ కార్తీక్ రెడ్డికి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు తలారి పెంటయ్య, యాదయ్య, దేవరకొండ, గంధంగూడ బీఆర్ ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ సందీప్, ప్రవీణ్ కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మల్టీపర్పస్ హెల్త్ ఫీమేల్ అసిస్టెంట్ యాదమ్మకు ఘన సత్కారం



గండిపేట(క్రైం మిర్రర్?): 2025--26 సంవత్సరానికి గాను ప్రతిభా వంతమైన సేవల ద్వారా చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ మల్టీపర్పస్ హెల్త్ ఫీమేల్ అసిస్టెంట్ యాదమ్మకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని బహుకరించారు. మణికొండ ప్రాంత నివాసితులు యాదమ్మను భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కలిసి కట్టుగా శుభాకాంక్షలు తెలిపి ప్రజా సేవలో చేస్తున్న కృషిని ముందు ఇబ్బడిముబ్బడిగా చేస్తూ ఇటువంటి ప్రశంసలు ఇంకా పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ఉపాధ్యక్షులు షేక్ ఆరిఫ్ మొహ్మద్, కార్యదర్శి సుమనలిని, ఎస్సీ విభాగం అధ్యక్షులు యాలల కిరణ్, నాయకులు సముద్రాల రమేష్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

కల్పింస్తున్న సీఐ హనుమంతలి



ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 28:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో బుధవారం రోజున రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన సీఐ జె హనుమంత్. వారు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ మీ రక్షణ మీ చేతిలో వాహనం నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి.స్పీడ్, మద్యం,నిర్లక్ష్యం వల్ల ప్రాణాపాయం ఉండకూడదు. మైనర్లకు కార్లు బైకులు నడపడానికి ఇవ్వకూడదు. ఇచ్చిన మైనర్ పిల్లల తల్లిదండ్రులు బాధ్యత వహించాలి అంటూ ఆత్మకూరు (ఎం)సీఐ జె హనుమంతు అవగాహన సదస్సులో పాల్గొన్న గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారు

- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్
- నార్సింగి ఏసీపీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు



**గండిపేట(క్రైం మిర్రర్ ):** తప్పుడు ప్రచారాలు చేస్తూ తనను రాజకీయంగా ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే సహించేది లేదని ఏఐసీసీ కార్యదర్శి సంపత్?కుమార్? అన్నారు. తన వ్యక్తిత్వాన్ని రాజకీయ లబ్ధి కోసం హననం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన నార్సింగి ఏసీపీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సోషల్? మీడియా, కొన్ని యూట్యూబ్? ఛానెల్స్?లో తనపై అసత్య ఆరోపణలు ప్రచారం అవుతున్నాయని అవి ఏమాత్రం వాస్తవం కాదని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ముఖ్యంగా నమస్తే తెలంగాణ పత్రితో పాటు తెలుగు స్రైబ్? వంటి యూట్యూబ్? ఛానెళ్లు వాస్తవం లేని కథనాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తప్పుడు ప్రచారాన్ని కావాలనే బీఆర్?ఎస్? అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్?రావు, సోషల్? మీడియా కన్వీనర్? క్రిషాంక్? ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాను ఎవరినీ డబ్బులు డిమాండ్? చేయలేదని, ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని స్పష్టం చేశారు. తన వద్ద ఉన్న ఆధారాలను చూపిస్తూ ఫిర్యాదు కాఫీలో ఎక్కడా తన పేరు లేదని వివరించారు. తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు ఎదురు కాలేదని తన గౌరవానికి భంగం కలిగించినందుకు గాను కేటీఆర్, హరీష్?రావు, క్రిషాంక్?తో పాటు సంబంధిత మీడియా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీపీని కోరానన్నారు. ఎనిమిది కోట్లు అంటూ అసత్యాలను వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. ఇది మీ స్థాయికి తగదని 35 ఏళ్లుగా నిష్కళంకంగా రాజకీయాల్లో ఉన్న నాపై బురద జల్లడం దారుణమన్నారు. ఈ వ్యక్తిత్వం హననానికి వ్యతిరేకంగా కోర్టుకైనా, పోలీస్?స్టేషన్?కైనా వెళ్తానన్నారు. బాధ్యులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు ప్రజాస్వామ్యానికి హానికరమని సంపత్?కుమార్? హితవు పలికారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, గండిపేట మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ (కృష్ణ )కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శిథిలావస్థకు చేరిన మణికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- పట్టించుకునే నాథులు కరువు
- ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మణికొండ బీఆర్?ఎస్? నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** పంచాయతీ సమితి కాలంలో ప్రజా సంక్షేమ పథకాలు చేస్తూ పేరుగాంచిన మణికొండ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, ప్రస్తుత తరుణంలో మొత్తంగా దుమ్ముధూళితో విరాజిల్లుతుందని మణికొండ బీఆర్?ఎస్? పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ మేరకు బుధవారం బీఆర్?ఎస్? నాయకులతో కలిసి ఆయన మణికొండ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పేరుకు పెద్ద ఉరికి దిబ్బ మాదిరిగా మారిందన్నారు. మున్సిపల్? అధికారులు పట్టించుకోకపోవడంతో రాత్రి కాగానే ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ఘోర



పరిస్థితికి కారణ బూతులైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్? చేశారు. కార్యక్రమంలో వర్కింగ్? ప్రెసిడెంట్? కుంభగల్ల ధనరాజ్, ఉపాధ్యక్షులు అంటే లక్ష్మణ్?రావు, సోషల్? మీడియా అధ్యక్షులు షేక్? ఆరిఫ్? మొహ్మద్, కార్యదర్శి సుమనళిని, ఎస్సీ విభాగం అధ్యక్షులు యాలాల కిరణ్, నాయకులు సముద్రాల రమేష్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐటీలో ఒక్క రోజు సదస్సు ప్రారంభం

**గండిపేట(క్రైం మిర్రర్):** సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఐఐపీసీ సంయుక్తంగా బుధవారం నిపుణుల ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ ఉపన్యాసాన్ని సీబీఐటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ పి.శ్రీనివాసశర్మ పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న వృత్తిపరుల కోసం సివిల్ ఇంజనీరింగ్‌లో తాజా ధోరణలు అనే అంశంపై అందించారు. ప్రొఫెసర్ శర్మ సివిల్ ఇంజనీరింగ్ లోని వివిధ ప్రత్యేకతలను సమగ్రంగా కలిగి ఉండే సంపూర్ణ జ్ఞానాన్ని విద్యార్థులు అలవర్చుకోవాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. సివిల్ ఇంజనీరింగ్‌లో ఎదురయ్యే ప్రాయోగిక సమస్యలను పరిష్కారాలు అందించడానికి సాంప్రదాయ ఆలోచనలకు భిన్నంగా, సృజనాత్మకంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.



అదే విధంగా వాతావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న ఆందోళనకర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సివిల్ ఇంజనీరింగ్‌లో సుస్థిర సాంకేతికతల వైపు దృష్టిసారించాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రాధానంగా పేర్కొన్నారు.

# ప్రజా సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు, మద్దతు

- కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ ఖాదర్‌కు కార్పొరేటర్‌గా మద్దతు తెలుపుతున్న స్థానిక ప్రజలు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సేవా గుణాలతోనే గుర్తింపు లభిస్తుందని దీనిని నిజాయితీగా నిరూపిస్తున్న సామాజిక సేవకుడు మైలార్ దేవ్‌పల్లి డివిజన్ మొగల్స్ కాలనీకి చెందిన మైనార్టీ టీపీసీసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఖాదర్ నిలుస్తున్నాడు. హిందూ, ముస్లిం, సిక్, క్రైస్తవులు అనే భేదం చూడకుండా వారి ల్యోం ఒక్కటే ప్రాణాలను కాపాడడమేగా ఉన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్య కేసులు, అత్యవసర గర్భిణీ మహిళలను దగ్గరలోని ఆసుపత్రులు లేదా క్లినిక్?లకు తరలించి చేర్పించి ప్రాణాలను కాపాడుతున్నారు. తమ ప్రాణాలకైనా భయపడకుండా అవసరమైతే తమ సొంత డబ్బులను సైతం ఖర్చు చేసి కూడా ప్రజల ప్రాణాలను రక్షిస్తున్నారు. వారు ఎవరో ఏ మతానికి చెందిన వారో, ధనికులా పేదవారోతెలియకపోయినా ఒక్క లక్ష్యంతో ముందుకు వస్తు ప్రాణాలను కాపాడుతున్నారు. ఇలాంటి నాయకుడికి కాటేదాన్? డివిజన్? కార్పొరేటర్? టికెట్? ఇచ్చి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు.

# నిబంధనల ప్రకారమే నామినేషన్ల స్వీకరణ: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**రామకృష్ణాపూర్,జనవరి 28 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్?లతో కలిసి ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయి. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులకు నామినేషన్ పత్రాల భర్తీ, జతపరచాల్సిన ధ్రువపత్రాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్?లను అందుబాటులో ఉంచారు. నామినేషన్ కేంద్రం వద్ద శాంతి భద్రతల దృష్ట్యా 100 మీటర్ల పరిధిలో నిబంధనలు కఠినంగా అమలు చేయనున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు నస్పూర్ కలెక్టరేట్?లో 08736-250501 నంబర్?తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్):** షేక్ పేట ఓయూ కాలనీలోని శ్రీ శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్,మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, నార్సింగి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ, శ్రీరాములు, శివగంగ, నాయకులు తదితరులు పాల్గొన్నారు....

